## ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

మాచారెడ్డి, జనవరి 3 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. సుమారు 50 రోజులకు గాను రూ.2,63,407 ఆదాయం వచ్చినట్లుగా ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్‌రావు, అర్చకులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయల్దేరిన మాలధారులు



శబరిమలకు బయల్దేరిన అయ్యప్ప మాలధారులు

కామారెడ్డి, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో 41 రోజుల నుంచి అయ్యప్ప మాలధారులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బుధవారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయల్దేరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారులు ఇరుముడిని కట్టుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పట్నం రమేశ్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, అన్నప్రసాద సేవా సమితి అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, యాద అంజయ్య, కూర శ్రీనివాస్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా ఆరట్టు..**

బాన్సువాడ టౌన్, జనవరి 3 : బాన్సువాడలో ఆరట్టు కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో గురుస్వామి శంకర్, అయప్ప సేవా సమితి అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, ఆలయ అర్చకుడు చంద్రశేఖర్ శర్మ, పాండురంగ శర్మ, మాలధారులు మల్లికార్జున్ స్వామి, అరుణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల పిల్లల కోసం బడి ఏర్పాటు

రామారెడ్డి, జనవరి 3: మండలంలోని ఉప్పల్‌వాయిలో సీఆర్పీ మహమూద్ ఆధ్వర్యంలో ఇటీవల సర్వే నిర్వహించి గ్రామ శివారులోని ఇటుక బట్టీ వద్ద 16 మంది బడిబయటి పిల్లలను గుర్తించారు. వలస కూలీల పిల్లలకు చదువు చెప్పేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటుక బట్టీ వ్యాపారి గోవింద్ సహకారంతో బుధవారం పాఠశాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో యోసెఫ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోతోపాటు సెక్టోరియల్ అధికారి శ్రీపతి, ఉప్పల్‌వాయి హైస్కూల్ హెచ్‌వో ఆనంద్‌రావు, సీఆర్పీ మహమూద్, వెంకటేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబయటి పిల్లల గుర్తింపు



పిల్లలను బడిలో చేర్పిస్తున్న విద్యాశాఖ అధికారులు

నిజాంసాగర్/కామారెడ్డి రూరల్, జనవరి 3: నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్‌నగర్ గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు గల ఇద్దరు బడి బయటి పిల్లలను గుర్తించారు. వారి కుటుంబ సభ్యులతో బంజపల్లి పాఠశాల హెచ్‌ఎం భాస్కర్‌గౌడ్, విజయశ్రీ, సీఆర్పీ నర్సింహులు, ఐఈఆర్‌టీ చిన్నసాయిలు కలిసి అవగాహన కల్పించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీతోపాటు అవసరమయ్యే పరికరాలు, పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు. అనంతరం పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించారు. కామారెడ్డి మండలంలోని బడి బయట ఉన్న ఇద్దరు చిన్నారులను అధికారులు బుధవారం గుర్తించారు. వీరిని చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు చిరంజీవి, సారిక, భక్తమాల పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 3: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో స్థానిక భక్తుడు, వ్యాపారి కాపర్తి కిషన్ బుధవారం అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాలాధారులకు భిక్ష పెట్టారు. కార్యక్రమంలో మాలధారులు హనుమంతప్ప, నామ శ్రీనివాస్, ప్యాలాల రాములు, శ్రీనివాస్‌గౌడ్, అమృత్‌రావు, వంగపల్లి కాశీనాథ్, జక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించాలి

- జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు
- పర్యవేక్షిస్తున్న అధికారులు



మహ్మద్‌నగర్ మండలం తుక్కిపల్లిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సీఈవో సాయాగౌడ్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాల కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్, నర్సింగ్‌రావుపల్లి, జక్కాపూర్, మల్లూర్‌తండా, మహ్మద్‌నగర్ మండలంలోని తుక్కిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించారు. తుక్కిపల్లి గ్రామసభను జడ్పీ సీఈవో సాయాగౌడ్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ప్రత్యేకాధికారి విజయ్‌భాస్కర్, ఏఈ లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ లచ్చవ్వ, జీపీ కార్యదర్శి మతీన్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో నాగేశ్వర్, నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్ దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచులు స్వప్న, సాయిలు, కంసవ్వ, శాంతిబాయి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని బుడ్మి, సోమ్లానాయక్ తండా, సంగోజీపేట్ గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. బుడ్మి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆర్డీవో భుజంగ్‌రావు పరిశీలించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి ఎంపీడీవో సత్యనారాయణరెడ్డికి సూచించారు. సోమ్లానాయక్‌తండా, సంగోజీపేట్ గ్రామాల నోడల్ అధికారి తహసీల్దార్ వరప్రసాద్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్ తండా, హాజీపూర్, బీర్కూర్ మండలంలోని వీరాపూర్‌లోని పంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్లు రాజు, జనార్దన్, ఎంపీడీవోలు సుబ్రహ్మణ్యం, భానుప్రకాశ్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. దోమకొండతోపాటు మండల కేంద్రంతోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్ మండలం కోనాపూర్ గ్రామంలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు.

బాన్సువాడలోని ఎనిమిదో వార్డులో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆర్డీవో భుజంగరావు పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, స్థానిక కౌన్సిలర్ వెంకటేశ్, మున్సిపల్ అధికారి నాగేందర్, ఆర్పీలు సునిత, రమాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట మండలం గుండారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ డీఎల్‌పీవో సాయిబాబాతో కలిసి పరిశీలించారు. దరఖాస్తుల ప్రక్రియను కౌంటర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యకరమంలో సర్పంచ్ లక్ష్మన్, ఎంపీడీవో బాలకిషన్, ఎంపీవో రఘురాం తదితరులు పాల్గొన్నారు.

గాంధారి మండల కేంద్రంతోపాటు చద్మల్, పర్మళ్ల తండా, వెంకటాపూర్ తండా, రాంలక్ష్మణ్‌పల్లి, నేరల్, హేమ్లానాయక్ తండాలో తహసీల్దార్ జానకి, ఎంపీడీవో సతీశ్, ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డితో గ్రామ సభలను పర్యవేక్షించారు.

ఎల్లారెడ్డి మండల కేంద్రంతోపాటు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో రాణి, ఎంపీఈవో ప్రకాశ్, ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ ఉషాగౌడ్, అధికారులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జీవన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పిట్లం మండలం బండపల్లి గ్రామంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీవో బ్రహ్మం దరఖాస్తులను స్వీకరించారు.

**హస్గుల్‌లో ఫారాల కొరత.. జనం తోపులాట**

బిచ్కుంద మండలంలోని హస్గుల్ గ్రామంలో సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజాపాలన కార్యక్రమం గందరగోళంగా మారింది. ఫారాల కోసం గ్రామస్తులు ఒకరినొకరు తోసుకున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు మండిపడ్డారు. దీంతో తహసీల్దార్ లక్ష్మణ్ వెంటనే మండలకేంద్రం నుంచి దరఖాస్తు ఫారాలను తెప్పించారు.



నిజాంసాగర్ మండలం మంగ్లూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ భిక్షపతి, నాయకులు



బుడ్మి గ్రామంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో భుజంగ్‌రావు



నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా గ్రామంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, నాయకులు



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీవాసులు

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి, జనవరి 3 : పట్టణ పరిధిలోని స్వప్నలోక్ కాలనీలో మున్సిపాలిటీకి చెందిన స్థలాన్ని ఓ సంఘానికి చెందిన సభ్యులు ఆక్రమించి భవన నిర్మాణాన్ని చేపడుతున్నారని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని చెప్పారు. మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి



ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్

బాన్సువాడ టౌన్, జనవరి 3 : తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గంగాధర్ సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో రెండురోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని అధికారులు తెలియజేయడంతో పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు బుధవారం మంజీరా పైప్‌లైన్, ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. తాగునీటి పంపిణీకి సంబంధించిన బోరు మోటర్లను రిపేర్ చేయించారు. పట్టణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తాగునీటిని సరఫరా చేస్తామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, నాయకులు ఉదయ్, నీటి సరఫరా సిబ్బంది అజ్మత్, రవి కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ శిబిరం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 3: పట్టణంలోని భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే వైకల్యం తగ్గుతుందని పిల్లల తల్లిదండ్రులకు డాక్టర్ అరుణ్ అవగాహన కల్పించారు. ఐఈఆర్పీలు వెంకటేశం, శివకుమార్ పాల్గొన్నారు.

# మహిళల హక్కుల కోసం పోరాడిన వనిత సావిత్రీబాయి



రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ అధ్యాపక సంఘ నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 3: మహిళల హక్కుల కోసం పోరాడిన వనిత సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. సామాజిక అసమానతలు రూపుమాపి, మహిళలకు విద్యనందించేందుకు కృషి చేశారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి హెచ్‌ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. రామారెడ్డి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి ఎస్టీ, ఎస్సీ అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ, అధ్యాపకులు నివాళులర్పించారు. ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే వేషధారణలో ఓ విద్యార్థిని మిగతా విద్యార్థులకు చదువు చెప్పి, సమాజానికి పూలే అందించిన సేవలపై అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డి మోడల్‌స్కూల్‌లో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయిబాబా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. లింగంపేట్‌లో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బట్టు విఠల్ నివాళులర్పించారు. పెద్ద కొడప్‌గల్ మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హన్మాండ్లు, సాయిలు తదితరులు పాల్గొన్నారు. పిట్లం మండలకేంద్రంలో బీసీ సంఘం నాయకులు సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంఈవో దేవీసింగ్, రిటైర్డ్ టీచర్ రామాగౌడ్, బీసీ నాయకులు సంతోష్, బాల్‌రాజ్, శ్రీకాంత్, సుభాష్, రోహన్, శ్రీనివాస్, అశోక్‌రాజ్, శేఖర్, హన్మండ్లు పాల్గొన్నారు.

మాచారెడ్డి మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి రవి, జాన్, బాల్‌చంద్రం, సత్యం, నారాయణ, రాంరెడ్డి తదితరులు నివాళులర్పించారు. భిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు, బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ యూత్, బీసీ హాస్టల్‌లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు నరేశ్ రాథోడ్, ప్రిన్సిపాల్ జయకుమారి, సభ్యులు పెర్మల్, వసంత్, శ్రీకాంత్, నవీన్, విద్యార్థి నాయకులు విజయ్ కుమార్, రాఘవ, చరణ్, సాయితేజ, భాస్కర్ పాల్గొన్నారు. కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న సావిత్రీబాయి విగ్రహానికి బీజేపీ నాయకులు, జిల్లా గ్రంథాలయంలో పూలే చిత్రపటానికి చైర్మన్ పున్న రాజేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, ఆయా సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్మన్ పున్న రాజేశ్వర్



లింగారెడ్డిపేట్ పాఠశాలలో సావిత్రీబాయి వేషధారణలో విద్యార్థులకు బోధిస్తున్న చిన్నారి

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

రామారెడ్డి, జనవరి 3: మండల కేంద్రంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పటేండ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బానూరి నర్సారెడ్డి, క్యాషియర్‌గా రాంరెడ్డి, సెక్రటరీగా మధుసూదన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా గంగారెడ్డి, సూపర్‌వైజర్‌గా పందిరి అంజల్‌రెడ్డి, సలహాదారులుగా పెద్దోళ్ల రాజిరెడ్డి, పెద్ద గంగారెడ్డిని ఎన్నుకున్నారు.

## నేడు పోచారం నీటి విడుదల

ఎల్లారెడ్డి, జనవరి 3 : పోచారం ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పంటల సాగు కోసం గురువారం నీటిని విడుదల చేయనున్నట్లు నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి విడుదలను ప్రాజెక్టు వద్ద మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

## వివేకానందుడి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

రామారెడ్డి, జనవరి 3: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్‌తో పాటు యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహ ఏర్పాటు కోసం సర్పంచ్ సంజీవ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్లాడుతూ.. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పురోహితుడు నాగరాజుశర్మ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బిచ్కుంద, జనవరి 3: మండలంలోని పెద్ద దేవాడ గ్రామానికి చెందిన యువకుడితో పిట్లం మండలం చిల్లర్గి గ్రామానికి చెందిన బాలికకు వివాహం నిశ్చయమైంది. వరుడి ఇంటివద్ద బుధవారం వివాహం జరిపిస్తున్నట్లు సమాచారం అందుకున్న రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు వెంటనే పెద్దదేవాడ గ్రామానికి వెళ్లి అడ్డుకున్నారు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు వధువును తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వరుడి కుటుంబ సభ్యులకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలికకు మైనారిటీ తీరిన తర్వాతే పెండ్లి చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొమురవ్వ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పిట్లం, జనవరి 3: ఎక్లారా గురుకుల పాఠశాలలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న మండలకేంద్రానికి చెందిన యువకుడు రవికుమార్ కుటుంబ కలహాల కారణంగా ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాధిత కుటుంబాన్ని ఆయన పనిచేసే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రవికుమార్‌ది పేద కుటుంబం కావడంతో ఆయన తల్లి రత్నవ్వకు కంప్యూటర్ టీచర్లు రూ.11 వేల ఆర్థిసాయం అందించారు.



మృతుడి తల్లికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కంప్యూటర్ టీచర్లు




## కేజీబీవీలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**నిజాంసాగర్ కస్తూర్బాగాంధీ** బాలికల పాఠశాలలో ఫ్రెషర్స్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. అనంతరం ఆటల పోటీలు, చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-నిజాంసాగర్, జనవరి 3

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BOMEDTHA MAHESH R/o. H.No. 1-10,NAGAPUR,BALKONDA,NZB(D) NOW CHANGED MY SURNAME/NAME AS. BOMMIDTHA MAHESH.
NTZ-318887

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.